జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com






# గ్రానైట్ క్వారీలు.. గాల్లో ప్రాణాలు

* క్వారీల్లో నిబంధనలు పాటించని యాజమాన్యాలు
* కార్మికులను భద్రతను పట్టించుకోని వైనం
* అనారోగ్యం బారిన పడి మృత్యువాత పడుతున్న కార్మికులు
* బయటకు రాకుండా మేనేజ్ చేస్తున్న నిర్వాహకులు
* కొందరు అధికార పార్టీ బడా నేతల చేతుల్లోనే క్వారీలు
* బినామీల పేరిట నిర్వహణ
* మైన్స్ అధికారుల మొక్కుబడి తనిఖీలు
* మెళియాపుట్టిలోని ఓ గ్రానైట్ క్వారీ కార్మికుడు అనుమానాస్పద మృతి

**శ్రీకాకుళం క్రైం, నవంబరు 17 (వార్త):** జిల్లాలోని పలు గ్రానైట్ క్వారీల్లో నిబంధనలు పాటించడం లేదు. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు వ్యాధుల బారిన పడి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. క్వారీల్లో రాళ్లను పేల్చేందుకు భారీ ఎత్తున బ్లాస్టింగ్‌లు చేస్తుంటారు. పెద్ద ఎత్తున మందుగుండు, జిలెటిన్‌స్టిక్స్ వాడుతున్నారు. అలాగే కార్మికులు రాళ్లను కొట్టడం, తరలించడం తదితర పనులను చేస్తుంటారు. కార్మికుల భద్రతకు యాజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. వారి భద్రతకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల క్వారీల్లో రాళ్లు పేల్చినపుడు వాటి నుంచి వచ్చే దూమ్ముధూళిని కార్మికులు పీల్చడం వల్ల శ్వాసకోశ తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. కార్మికులకు కనీస బీమా సదుపాయం కూడా కల్పించడం లేదు. పనికి వస్తే కూలి ఇవ్వడం మినహా మిగతా ఎటువంటి అలవెన్సులు ఇవ్వడం లేదు. కనీసం వారిని కార్మికులుగానైనా గుర్తించడం లేదు. ఇదే కూలీల పట్ల శాపంగా మారుతోంది. ప్రస్తుతం జిల్లాలో సుమారు 100కు పైగానే గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. అనుమతులు కొన్నింటికే ఉండగా, వాటిని చూపిస్తూ మరిన్ని కొండలను క్వారీల నిర్వాహకులు పిండి చేసేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు



పెట్టేస్తున్నారు. టెక్కలి, నందిగాం, పొందూరు, కంచిలి, పలాస, సారవకోట మండలాల్లో క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. మైన్స్

చెందిన అధికార పార్టీలోని బడా నేతలు కనుసన్నల్లోనే ఇవి నడుస్తున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా వీటిని బినామీల పేరుతో నిర్వహిస్తున్నారు. బాంబ్ బ్లాస్టింగ్, రాళ్లు పడి కార్మికులు మృతి చెందుతున్నా బయటకు పొక్కకుండా నిర్వాహకులు మేనేజ్ చేస్తున్నారు. కార్మికులు కుటుంబాలు ఆందోళనకు దిగితే ఎంతోకొంత చేతిలో



అధికారులు తరచూ ఈ క్వారీలను తనిఖీలు చేయాల్సివున్నా బడా నేతల కనుసన్నల్లో ఈ క్వారీలు నడుస్తుండడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రతినెలా ఆ శాఖలో కొందరు ఉన్నతాధికారులకు మామూళ్లు అందుతుండడంతో కన్నెత్తి చూడవద్దని హుకుం జారీ చేసినట్టు ఆ శాఖలోని సిబ్బందే గుసగుసలాడుకుంటున్నారు. పోలీసులది సైతం అదే పరిస్థితి.

### తరచూ ప్రమాదాలు..

మెళియాపుట్టి మండలంలోని పలు గ్రానైట్ క్వారీల్లో ఇటీవల తరచూ ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ఇటీవల ఓ క్వారీలో ముగ్గురు కార్మికులు మృతి చెందారు. అయితే పిడుగుపడి మరణించారని సంబంధిత యాజమాన్యంతో పాటు మైన్స్ అధికారులు కట్టుకథ అల్లారు. అయితే మృతుల కుటుంబీకులు మాత్రం బాంబు పేలుళ్ల వల్లే మృతి చెందారని చెబుతున్నారు. ప్రస్తుతం మెళియాపుట్టి మండలానికి చెందిన ఓ కార్మికుడు సోమవారం అస్వస్థతకు గురై మృతి చెందాడు. కుటుంబీకులు మాత్రం అనుమానాస్పద మృతిగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.



### గ్రానైట్ క్వారీ కార్మికుడు మృతి

**మెళియాపుట్టి, నవంబరు 17 (వార్త):** మెళియాపుట్టి మండలం జలకలింగుపురం గ్రామానికి సమీపంలో ఉన్న అనిల్ క్రాంతి ప్రసాద్ పొద్దార్ గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్న జలకలింగుపురం గ్రామానికి చెందిన కార్మికుడు రానా కరెన్న మృతి చెందాడు. సోమవారం క్వారీలో పని పూర్తి చేసుకుని వస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని, వెంటనే మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా, ప్రాథమిక చికిత్స చేవాడు. మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కార్మికుడు కర్రెన్న మరణంపై కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.


# 19న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

* అదే రోజున పీఎం కిసాన్ నిధులు కూడా జమ
* రైతుల ఖాతాల్లో జమకానున్న రూ.7వేలు
* 46,62,904, లక్షల మందికి ప్రయోజనం
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
* వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, జేడీలతో సమీక్ష

**శ్రీకాకుళం, నవంబరు 17 (వార్త):** అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని




అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి అని తెలిపారు. తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



# కొత్తూరు యువకుడు ధర్మేందర్‌కుమార్‌కి ఎయిమ్స్‌లో పీజీ సీటు



**కొత్తూరు, నవంబరు 17 (వార్త):** కొత్తూరు ప్రాంతానికి చెందిన ప్రతిభావంతుడు ధర్మేందర్ కుమార్ రాజ్ ప్రఖ్యాత జాతీయ స్థాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్‌లో ఆల్ఇండియా ర్యాంక్ 992 సాధించి, దేశంలోని అగ్రగామి వైద్య విద్యాసంస్థ ఎయిమ్స్‌లో పీజీ సీటు సాధించాడు.

వెన్నెలవలస నవోదయ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన ధర్మేందర్, విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివి, అనంతరం విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.

ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం తన జీవిత లక్ష్యమని ధర్మేందర్ తెలిపాడు. ఆయన తండ్రి కె.వి.కె.రాజు ఆముదాలవలస పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి, ప్రస్తుతం హిరమండలంలో విధులు నిర్వహిస్తున్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన ఎందువ



**జి.సిగడాం, నవంబరు 17(వార్త):** కార్తీక మాస నాల్గోవ సోమవారం పురష్కరించుకొని ఎందువ కైలాసగిరి పర్వతంపై కొండ దిగువున ఉన్న ఉమారామలింగేశ్వర స్వామి వారిని సర్పంచ్ కంది రమాదేవి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. శివ శివ హరహర మహాదేవ అంటూ అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు స్వామిని దర్శించుకున్నారు. శివాలయాన్ని,కైలాసగిరి కొండను స్వర్ణ సుందరకాండగా ముస్తాబు చేశారు..స్వామివారికి సన్నిధికి వచ్చిన భక్తులకు ఆలయ బృందం అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాగునీరు, మౌలిక వసతులను కల్పించారు.

## సీఎం సహాయనిధి పేదలకు భరోసా



**జి.సిగడాం, నవంబరు17 (వార్త):** పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) అన్నారు. సోమవారం భాతువ గ్రామంలో సీఎం సహాయక నిధి 4 గురు లబ్ధిదారులకు రూ.2,10,000 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా తెలుస్తుందన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు.వైద్యం కోసం ప్రభుత్వం అందజేసిన సహాయ నిధులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సర్పంచ్ డబ్బాడ కళ్యాణి,సాకేటి నాగరాజు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్,రైల్వే జోనల్ ప్రాంతీయ సలహా సభ్యులు బాల బొమ్మ వెంకటేశ్వరరావు, ఎఎంసీ ఉపాధ్యక్షులు బురాడ వెంకటరమణ,డబ్బాడ అదినారాయణ,కూనిబిల్లి కూర్మారావు, కుదిరెళ్లబుజ్జి, పడాల అప్పన్న, భూపతి అర్జున్ కుమార్, మక్క నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పరామర్శ



**జి.సిగడాం, నవంబరు17 (వార్త):** వాండ్రంగి న్యూ బీసీ కాలనీలో ఈనెల 13న జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాదితులను సోమవారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పేదల బతుకులలో ఇటువంటి విపత్తు జరగటం విచారకరమని అన్నారు. అరసవిల్లి రాంబాబు తమ షాపులో ఉడ్ డిజైన్ మిషన్, విలువైన పనిముట్టు, డిజైన్లకు ఉంచిన కలప కాలి బూడిదయ్యాయని వీటి విలువ సుమారు రూ.25 లక్షల వరకు ఉంటుందని , పొగిరి తవిటి నాయుడు తమ జీవనోపాధికి పెట్టుకున్న మొబైల్ షాపు, మొబైల్ పరికరాలు పూర్తిగా కాలు బూడిదవ్వడంతో 3 లక్షల నుంచి 4 లక్షల వరకు నష్టపోయానని ఎమ్మెల్యే ఎదుట తన గోడును వినిపించుకున్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన షాపు, మిషనరీని పరిశీలించి బాదితుడుని ఓదార్చారు. ఈయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు కుమరాపు రవికుమార్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు బురాడ వెంకటరమణ, సర్పంచ్ సాకేటి నాగరాజు ఉన్నారు.

## జాతీయ గౌరవ దివస్ విజయవంతం

**సోంపేట, నవంబరు 17(వార్త):** గిరిజన హక్కుల కోసం విశేషంగా పోరాడిన దున్న శ్రీనివాసరావు పేర్కొన్నారు. వార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా, భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తిని యువతలో మరింతగా పెంపొందించేలా చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజే హాజరుకాగా అలాగే ఏపీ బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్య శాఖామంత్రి వై సత్య కుమార్, అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు మట్ట శాంతకుమారి తదితరులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.



# ఏపీ దిశను మార్చే చారిత్రాత్మక వేదిక విశాఖ సీఐఐ సమ్మిట్

### - పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, నవంబరు 17(వార్త):** ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందాని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్పై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని తెలిపారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని అన్నారు. ప్రతి రాష్ట్రం ఈజ్ అన్నారుఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయిని తెలిపారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం అని చెప్పారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్ కి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్ ను చూపింది. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అని చెప్పారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఎపి వైపు పరుగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్పైకి వచ్చిందని నిరూపించిందని అన్నారు. సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైందని, రూ. 3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలో విశ్వాసం ఎలా ఉందో తేటతెల్లమైందని చెప్పారు. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి గట్టి బలం. ఏపీ సీఆర్ డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని, జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయిని చెప్పారు. పెట్టుబడుల వికేంద్రీకరణ – వేగంగా రాయలసీమ అభివృద్ధి పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం.. ఇది ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబ నేడు కూడా ప్రతి ప్రాంతానికో ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందుంచుతున్నారు. సి.ఐ.ఐ సమ్మిట్లో పవర్ సెక్టార్లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం....రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతోందని అన్నారు. డ్రోన్, రెన్యూవబుల్ ఎనర్జీ, మాన్యుఫ్యాక్చరింగ్, టాక్స్ టైల్ హబ్గా రాయలసీమను, క్వాంటం, ఆక్వా, పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీయల్ హబ్, హార్టికల్చర్, పెట్రో కెమికల్, ఎడ్యుకేషన్, హెల్త్, మెడికల్ హబ్ కోస్తాంధ్రను, డేటా టెక్, ఐటి, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ హబ్గా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది. సి.ఐ.ఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించిందని చెప్పారు. ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చారని, ఇదే అసలైన పెట్టుబడుల వికేంద్రీకరణ అంటే, సదస్సు విశాఖలోనే జరిగి ఉండవచ్చని, పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేశారని చెప్పారు. రెన్యూవబుల్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడులు రాయలసీమకు అధికంగా వస్తే.. క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్ట్ ఆధారిత రంగాల్లో కోస్తాంధ్రకు, ఐటి, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విశాఖకు అధికంగా పెట్టుబడులు వచ్చాయిని, ఇది ఒక్కటే కాదు, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు.

## జీవనోపాధులపై సీతంపేటలో 19న వర్క్‌షాప్



**మెళియాపుట్టి, నవంబరు17(వార్త):** జీవనోపాధి, స్వయం ఉపాధి పథకాల అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 19వ బుధవారం సీతంపేట ఐటిడిఏలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఐటీడీఏలో జరగనున్న ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో వివిధ జీవనోపాధి, స్వయం ఉపాధి అవకాశాలు, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన, బ్యాంకు ఋణ, రాయితీలపై ఆసక్తి కలిగిన గిరిజన యువతీ, యువకులకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు వర్క్ షాప్ ప్రారంభమవుతుందని తెలియజేస్తూనే 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకొని విద్యార్హత కలిగిన వారు తమ యొక్క ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్ట్ ఫోటోస్ తో హాజరుకావా లన్నారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి పాలకొండ, పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేలతో పాటు డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్మెంట్, ఏజీఎం శ్రీనిధి, తదితర అధికారులు హాజరవుతారన్నారు. ఈ వర్క్‌షాప్ కు హాజరైన గిరిజన యువతకు ఎస్ హెచ్ జి సభ్యులకు స్వయం ఉపాధి మార్గాలు, ప్రభుత్వం అందిస్తున్న జీవనోపాధి పథకాలపై సమగ్ర సమాచారాన్ని అందించి అవగాహన కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన యువతీ యువకులు, ఎస్ హెచ్ జి, వీడి వీకే సభ్యులు, వర్క్ షాప్‌నకు హాజరుకావాలని పీవో తెలియజేశారు.

## రోగులకు మెరుగైన సేవలందించాలి



**జి.సిగడాం, నవంబరు17 (వార్త):** అసుపత్రిలో అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) అన్నారు. సోమవారం బాతువ పీహెచ్సీని ఆయన పరిశీలించారు. వైద్యాదికారులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను స్నేహపూర్వకంగా సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆనంతరం అసుపత్రి అవరణ పరిసరాలను పరిశీలించారు. ఈయన వెంట సర్పంచ్ డబ్బాడ కళ్యాణి, కూనుబిల్లి కూర్మారావు, టీడీపీ మండల అధ్యక్షుడు కుమరాపు రవి కుమార్, వైద్యాధికారి బి. అనూష, వైద్య సిబ్బంది, పలువురు మండల నాయకులు, సర్పంచ్లు ఉన్నారు.

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావం ఉండాలి



**పలాస, నవంబరు 17(వార్త):** ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావంతో కలిగి ఉండాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. అయ్యప్ప స్వాముల పడిపూజకు మున్సిపల్ చైర్మన్ సోమవారం సాయి కాలనీలో ఉన్న ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు మరడ భాస్కరరావు పూజకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల పడిపూజ అనేది అయ్యప్ప భక్తులు చేసే ప్రత్యేక ఆధ్యాత్మిక పూజాని చెప్పారు. ఇది ముఖ్యంగా 18 మెట్ల పూజగా ఉంటుందాని, ఇందులో 18 రకాల చెడు గుణాల తొలగింపు కోసం ప్రతి మెట్టు ఒకదాన్ని సూచిస్తుందాని అన్నారు. పూజలో కేసులా 18 మెట్లు ఒక అల్లెవంటి వివరాలతో నైవేద్యాలు, అభిషేకాలు, ముద్రలు, పాటలు జరుగుతాయి.పడిపూజ విధానం సాధారణంగా కేరళ సాంప్రదాయ, వైదిక, లౌకికంగా మూడు రకాలుగా ఉంటుందాని తెలిపారు. మొదటగా గణపతి పూజతో ప్రారంభించి, కలశపూజ, అభిషేకం, పుష్పార్చన, దీపారాధన చేస్తారు అన్నారు. ప్రతి మెట్టు ఒక అన్నారుదైవంగా పూజించబడుతుందాని, ఇది భక్తుల ఆత్మశుద్ధి, పాపలు తొలగింపు, మనశ్శాంతి కోసం జరుగుతుందాని తెలిపారు. పూజ గురు స్వామి లేదా అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందాని అన్నారు. పూజ కోసం ఆయాసాగ్రహం (పండ్లు, పాలు, పూలు) సిద్ధం చేసి, కర్పూర దీపాలు వెలిగించి, అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్ఠించి అలంకరణలు, అభిషేకాలు చేసి నైవేద్యం సమర్పిస్తారూని వెల్లడించారు. పూజాక్రమంలో ఆరుగురి మంత్రాలను పఠించి, భజనాలు, శరణ ఘోషాలు నిర్వహిస్తారు. ఈ పూజతో భక్తులకు శాంతి, ఆధ్యాత్మిక ప్రగతి, కోరికలు నెరవేరడం సాధ్యమవుతుందాని తెలిపారు. అయ్యప్ప పడి పూజ ప్రధానంగా మాల ధారణ చేసినా భక్తులు చేయడం గమనార్హం, ఇది శబరీ గిరీశుని పూజతో కూడి ఉంటుందాని, పూజ అనంతరం మంగళహారతి, హరిహరాత్మజః స్తోత్ర పఠనం, అగ్నిగుండ ప్రవేశం వంటి ఆచారాలు ఉంటాయిని అన్నారు. ఈ అన్నారుపూజకు భక్తులు పెద్ద సంఖ్యలో సాయంత్రం లక్షణ శోభాయాత్ర కూడా నిర్వహిస్తారూని తెలిపారు. పూజలో ఎక్స్ జెడ్ పి టి సి తమ్మినేని వైకుంఠరావు, డబ్బిరు నాగభూషణరావు, పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

### - పలాస ఆర్టీవో జి.వెంకటేష్




**పలాస, నవంబరు 17(వార్త):** లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని పలాస ఆర్డివో గ్రంధి వెంకటేష్ అన్నారు. పలాస ఆర్టీవో కార్యాలయంలో సబ్ డిస్ట్రిక్ట్ మల్టీ లెవెల్ అప్రోవియట్ అథారిటీ మరియు అడ్వైజరీ కమిటీమెంబర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డివో మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్టరీత్యా నేరం అని తెలియజేశారు. ప్రతి స్కానింగ్ సెంటర్ వచ్చే గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు చేసి ప్రభుత్వానికి తెలియజేయాలని తెలియజేశారు. లేనియెడల సదరు స్కానింగ్ సెంటర్లపై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. డిప్యూట డీఎంహెచ్వో డాక్టర్ మేరీ కేథరిన్ మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ సెంటర్ నందు సిసి కెమెరాలు పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని,పీసీపీండట్ యాక్ట్ నిబంధనలకు లోబడి ఉండాలని,ఫారం ఎఫ్ లను విధిగా అప్లోడ్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివరంజని, డిప్యూటీ డీఎం కే.ఎర్రన్న, పీసీపీండట్ కోఆర్డినేటర్ మోహిని రత్నకుమారి, చైల్డ్ లైన్ బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ

**మందస, నవంబరు 17(వార్త):** గ్రామాలలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా సాంప్రదాయ పద్ధతిలో పండించిన కూరగాయలు తదితర ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలిస్తూ మాట్లాడారు. గ్రామాల నుండి తెచ్చిన తాజా ఆకుకూరలు, పండ్లు, కాయగూరలు తదితర అన్ని ఉత్పత్తులు కూడా కేవలం ఒక గంట కాలం లోపే అమ్ముడుపోతూ, మంచి స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించిన మహిళా రైతులతో పాటు మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు సమాజానికి దిక్సూచి




**మందస, నవంబరు 17(వార్త):** గ్రంథాలయాలు సమాజానికి దిక్సూచికలని మందస గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మందస పట్టణంలోని లైబ్రేరిలో జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు, యువకులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ రోజూ వార్తాపత్రికలు చదువుకోవడం.. గ్రంథాలయంలో లభించే జనరల్ నాలెడ్జ్, చరిత్ర, ఇతిహాసాలు, పురాణాలు తదితర పుస్తకాలతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా దాతలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు స్పందించి, గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్బంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యోదయ స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఉపాధ్యాయుడి మృతి

### -కవిటిలో విషాదం

**కవిటి, నవంబరు 17(వార్త) :** కవిటి మండల కేంద్రంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాండవ కిరణ్ కుమార్ (45)సోమవారం ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన ప్రస్తుతం కవిటి మండలం జగతి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసిన కిరణ్ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధి బారిన పడి తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. ఏడాదికాలంగా విశాఖపట్నం లోని క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరినప్పటికీ ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు ఈ సమస్యతో కొంత ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో కిరణ్ మృతి చెందడంతో కవిటి మండల కేంద్రం తో పాటు జగతి గ్రామంలోనూ విషాదఛాయలు అలముకున్నాయి. జగతిలో ఆయన పనిచేస్తున్న ఉన్నత పాఠశాలకు సోమవారం సెలవు ప్రకటించారు. కిరణ్ మృతి చెందిన వార్త తెలియడంతో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్నేహితులు బంధువులు చేరుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు. కిరణ్ మృతి పట్ల ప్రతి ఒక్కరు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భార్య కుమారుడ్ని కలిగిన కిరణ్ ఇక లేకపోవడంతో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని శక్తిని ప్రసాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు.



# కార్గో ఎయిర్‌పోర్టుతోనే ఉద్దానం అభివృద్ధి

### - యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**పలాస, నవంబరు 17(వార్త):** ఉద్దానం అభివృద్ధి చెందాలంటే కార్గో ఎయిర్పోర్ట్ మంజూరు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పలాస నియోజకవర్గ ప్రజలు, తెలుగు తమ్ముళ్లు పలాస ఆర్డిఓ గ్రంధి వెంకటేష్ కు సోమవారం అందజేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో దశాబ్దాల కాలంగా ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలతో మా ప్రాంతాలు అభివృద్ధి చెందడం తప్ప ఇక్కడ ప్రజలకు, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవడానికి అప్పటిలో ఉన్న పరిస్థితులు దృష్ట్యా ఎటువంటి పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో, దశాబ్దాల కాలంగా ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉండడం చూసి, ఈ ప్రాంతాన్ని ముఖ్యంగా ఉద్దాన ప్రాంతాన్ని అభివృద్ధి చెందించి ప్రపంచ పటంలో ఒక గుర్తింపు ఇవ్వాలన్న ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో ఇక్కడ మా నాయకులు ప్రజా ప్రతినిధులైన విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో స్థానిక మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ప్రోద్బలముతో ముఖ్యముగా మా ప్రాంత శాసనసభ్యురాలు గౌత శిరీష ఈ ప్రాంతాన్ని ఉన్నతంగా తీర్చిదిద్ది ముఖ్యంగా వెనకబడిన ఉద్దాన ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్గో ఎయిర్పోర్టును మా ప్రాంతంలో నిర్మించి, తద్వారా అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతాల్లో ఒకటిగా నిలిపి మా ప్రాంతంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా కల్పించాలని సదుద్దేశంతో రాష్ట్ర నాయకత్వాన్ని ఒప్పించి మా ప్రాంతంలో ఎయిర్పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వెనుకబడిన మా ప్రాంతాన్ని ప్రపంచ పటంలో చూపించాలనే ప్రయత్నంచేసిన మా ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర విశాఖలో నెల 14,15 తేదిలలో జరిగిన సి.ఇ.ఇ కార్యక్రమంలో ఎయిర్ ఇండియా ఆథారిటీ వారితో ప్రభుత్వం ఎం.ఓ.యు కుదుర్చుకున్న సంతోషకరమైన సందర్భంగా నాయకత్వానికి, ఈ కార్యక్రమాన్ని శీఘ్రంగా ముందుకు తీసుకు వెళుతున్న అధికార బృందానికి మా నియోజకవర్గ ప్రజలు మరియు ముఖ్యముగా యువత తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ ఎయిర్పోర్టు నిర్మాణానికి సహకరించి తమ దాతృత్వాన్ని చాటుకున్న రైతులకు పాదాభివందనం చేస్తూ ఈ ప్రాంత యువతఉన్నతమైన స్థితులు పొందడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన తెలియజేస్తు ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి సకాలంలో జాతికి అంకితం నియోజకవర్గ ప్రజల తరుపున తెలియచేశారు.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పలాస మున్సిపల్ నూతన కమిషనర్



**పలాస, నవంబరు 17(వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును సోమవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో పలాస మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నిమ్మాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కింజరాపు అచ్చెన్నాయుడుని స్వగృహంలో శాసనసభ్యులు గౌతు శిరీషతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్న పలాస-కాశీబుగ్గ మునిసిపల్ కమిషనర్ ఇ. శ్రీనివాసులు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు 'గోపాలకృష్ణారావు' మృతి





**మందస, నవంబరు 17(వార్త):** విశ్రాంత ఉపాధ్యాయుడు, ఏపీటీఎఫ్ మాజీ నాయకుడు, గౌతు కుటుంబ సన్నిహితుడు సీర గోపాలకృష్ణారావు సోమవారం సాయంత్రం మరణించారు. మందస పట్టణంలో నివాస ముంటున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. గోపాల కృష్ణారావు ఉపాధ్యాయునిగా మంచి సేవ లందించారు. ఏపీటీఎఫ్ నాయకునిగా ఉపాధ్యాయులకు సేవలందించారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. మందస మండలంలోని డిమిరియా గ్రామానికి చెందిన గోపాలకృష్ణారావు మందసలో ఇళ్లు నిర్మించుకుని, అక్కడనే ఉంటున్నారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేసిన ఆయన తెలుగుదేశం పార్టీ నాయకునిగా పార్టీ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. స్వర్గీయ సీర నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ.. సర్దార్ గౌతు లచ్చన్న శిష్యునిగా పని చేశారు. అనంతరం మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అనుచరునిగా పార్టీలో కొనసాగారు. అనారోగ్యానికి గురైన గోపాలకృష్ణారావును ఇటీవలే శివాజీ పరామర్శించారు. మృతునికి భార్య సావిత్రి, కుమార్తెలు ధనలక్ష్మి, సుధ ఉన్నారు. గోపాలకృష్ణారావు మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని స్వాగతిస్తున్నాం



**పలాస, నవంబరు 17(వార్త):** ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి స్వాగతిస్తున్నామని కూటమి ప్రభుత్వం నాయకులు, కొంత మంది రైతులు తెలిపారు. పలాస ఆర్ డి ఓ కార్యాలయంలో సోమవారం ఆర్ డి ఓ జి. వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సాధ్యసాధ్యాలను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ విధివిధానాలు ఉద్దానం ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు సేకరించి సకాలంలో పూర్తి చేయాలని కోరామన్నారు. దీని పై ఆర్ డి ఓ సానుకూలంగా స్పందించి పోర్ట్ గ్రామాల్లో ప్రజలకు న్యాయం చేసి వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి సాయిల్ టెస్టింగ్ చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో దాసరి తాత రావు, బావన దుర్యోధన, కొర్ల కన్నారావు, సంతోష్ పండా కూటమి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ



**కంచిలి, నవంబరు 17 (వార్త):** కంచిలి మండల కేంద్రంలో గల శ్రీ రాధాకృష్ణ ఆలయ ఆవరణలో అయ్యప్ప దీక్ష నిర్వహిస్తున్న 60 మందికి పైగా భక్తులకు గొల్ల కంచిలి గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు సోమవారం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఇందుకోసం ఆయన భక్తులకు పదివేల రూపాయల నగదు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురుస్వాములు కొల్లి ఈశ్వరరావు, కొల్లి తాతయ్య, బొండాడ వైకుంఠ రావు, డొక్కరి బాల డొక్కరి డాలయ్యా, గడప దుర్యోధన, బల్లెడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరులో రేపు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**జలుమూరు, నవంబర్ 17(వార్త):** చల్లవానిపేట %ూాజూ% కేంద్రంలో రేపు (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. రైతులకు సౌకర్యవంతమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అందించడానికి ప్రారంభించబడుతున్న ఈ కేంద్రాల కార్యక్రమానికి సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అలాగే ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రావాల్సిందిగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, కత్తిరివానిపేట వారు సూచించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణమే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసే చర్యలపై ఈ కార్యక్రమంలో చర్చించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



# శ్రీముఖలింగంలో భక్తుల తాకిడి





**జలుమూరు, నవంబరు17(వార్త):** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం లో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీముఖలింగం లో కొలువైయున్న శ్రీమద్కేశ్వర స్వామిని కార్తీక మాసం మూడవ సోమవారం భక్తుల తాకిడి తగిలింది. సోమవారం తెల్లవారుజామున గుడి తలుపులు తెరిచిన అనంతరం శాశ్వత ధర్మకర్త పర్లాకిమిడి మహారాజా పేరుపై అభిషేకాలు జరిగాయి అనంతరం అనేక ప్రాంతాల నుండి వచ్చిన వేలమంది భక్తులు స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎండోమెంట్ అధికారి ఏడుకొండల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఐతే శ్రీముఖలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నాలుగవ సోమవారం స్పెషల్ దర్శనము ద్వారా 64300, ప్రసాదము ద్వారా 28,750, క్లాత్ హుండీ ద్వారా27,885 మొత్తం 120935 రూపాయలు స్వామివారికి కనుకులు గా వచ్చేయి అని ఇ.ఓ తేలిపారు.

# తిరువీధి మహోత్సవం..అంగరంగ వైభవం





**సోంపేట, నవంబరు 17(వార్త):** సోంపేటలో శ్రీసయ్య సోంపేట పట్టణంలో శ్రీసయన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన దేవదేవుని తిరువీధుల మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. పట్టణంలోని 18 హుండీల శ్రీశైనుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఆలయం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన ఊరేగింపు యాత్ర మెయిన్ రోడ్డు మీదుగా మంగళ వీధి టౌన్ హాల్ వీధి నుంచి మళ్లీ మెయిన్ రోడ్డుకు చేరుకొని అక్కడి నుంచి పెద్ద కోమటి వీధి మీదుగా శ్రీ సయ్యన వీధి గుండా శ్రీ నెంభాషిని అమ్మవారి ఆలయం వద్దకు రాత్రి సుమారు 9 గంటలకు చేరుకుంది. ఈ శోభాయాత్రలో మహిళలచే కోలాటం భజన బృందాలచే సాంస్కృతిక ప్రదర్శనలు, శివపార్వతుల వేషధారణలు, బాణాసంచా కాల్పులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. హుండీలకు చెందిన మహిళలు పురుషులు , పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక వస్త్రధారణ చేపట్టడం అందరినీ ఆకర్షించింది. విద్యుత్ వెలుగుల్లో శివుని ఊరేగింపుగా ప్రతి ఏటా సౌభాయాత్ర నిర్వహించడం పట్ల సోంపేట శ్రీసైన సంఘాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. ముగింపు అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులకు అల్పాహార వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పట్టణ శ్రీ సజన పట్టణ శ్రీ శయన సంఘ అధ్యక్షుడు రెల్ల నారాయణరావు, హుండీల పెద్దలు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాజ్యాంగ ఉల్లంఘన దారుణం

### -వైసీపీ లీగల్ సెల్



**నరసన్నపేట, నవంబరు 17(వార్త):** మెడికల్ కాలేజీలు పీపీపీ నిర్ణయంపై నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కృష్ణచైతన్య సహా 32 మంది నేతలపై అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలివి గణేష్ అన్నారు. సోమవారం నరసన్నపేట వైసీపీ కార్యాలయంలో మాట్లాడుతూ..శాంతియుతంగా నిరసన తెలిపే నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు.

## జలుమూరు హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంఈవో

**జలుమూరు, నవంబర్ 17(వార్త):** జలుమూరు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ 2 ఎం ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం మధ్యాహ్నం పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో పాటు వంట ఏజెన్సీ సభ్యులకు పలు సూచనలు అందజేశారు. మెనూ ప్రకారం సక్రమంగా విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, నవంబరు 17(వార్త):** ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే రవాణా సదుపాయం ఉంటేనే ఆ ప్రాంత అభివృద్ధి చెందుదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గొల్లలపాడు గ్రామం నకు బస్ సౌకర్యం లేనందున గ్రామ ప్రజల ప్రయాణ సౌకర్యం కొరకు ఏపీఎస్ఆర్టీసీ బస్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం బస్సును ప్రారంభించామని, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. గొల్లలపాడుకు మొదటగా బస్సును నడిపేందుకు ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైరుకట్ల విఠల్, శశిభూషణ్, దువ్వాడ హేంబాబు చౌదరి, టీడీపీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రెడ్‌బుక్ పరిపాలన

**-ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వెనుకంజ వేసేది లేదు**

**- మాజీమంత్రి డాక్టర్ సీదిరి**



**పలాస, నవంబరు 17(వార్త):** రాష్ట్రంలో బ్లడ్ బుక్ పాలన కొనసాగుతుందని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనకంజ వేసేది లేదని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఇటీవలి కాలంలో పోలీసు వారు విధించిన అక్రమ కేసులో అరెస్టై రిమాండ్ నుంచి విడుదలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైల వేణుగోపాల్ రెడ్డిని సోమవారం నివాసంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డికుటుంబ సభ్యులను ధైర్యపరుస్తూ,"మీ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుంది" అని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిష్టు గోపి, మన్మధరావు, బమ్మిడి సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసుపురంలో రైతుల ఖాతాల పరిశీలన



**మందస, నవంబరు 17 (వార్త):** కేసుపురం పంచాయతీ లో రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పొలాలు జాయింట్ ఖాతా లు సరి చేసు కోవాలి అని,కోరారు. అందరు రైతులు తమ సేవలు వినియోగించే ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని రకాల సహకారం అందించాలని సత్ సంకల్పం తో ఉన్నారు కనుక అందర ప్రభుత్వ సేవలు పొందాలని కోరుతూ వివరించారు.ఈ సందర్భంగా మండల సర్వేరు పాత్రో, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, డి.కామేశ్వరరావు, ఆర్ఐ చిరంజీవి, వీఆర్వో సుందర్ రావు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పలాస, నవంబరు 17(వార్త):** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం ప్రారంభించారు. రైతుల సేవ కోసం, వారికి అవసరమైన అన్ని వ్యవసాయ సదుపాయాలు, సహాయం ఒకే చోట లభించేలా ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, దీని ద్వారా రైతులకు మరింత సౌలభ్యం కలుగుతుందని, రైతు సమృద్ధి రాష్ట్ర సమృద్ధికి పునాది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ ఛైర్మన్ కణితి సురేష్, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావ్, అగ్రికల్చర్ ఏడి రామారావు,ఏవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, వజ్రపుకొత్తూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు స్వర్గధామంగా నిలిచిన ఏపీ

**పలాస, నవంబర్ 17 (వార్త):** రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా బాసిల్లుతున్న విశాఖలో జరిగిన సీఐఐ కార్పొరేట్ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు మన రాష్ట్రాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చే దిశలో అమూల్యమైన మలుపు తిరగడం ఖాయమని టిడిపి పలాస నేత, సీనియర్ మున్సిపల్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన పలాసలో ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ పెట్టుబడులను ఆకర్షించడంలో సీఎం చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక నిర్ణయాలు, వారి కృషి స్పష్టంగా ప్రతిఫలించిందని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఒక్క సదస్సుతో లక్షల కోట్ల పెట్టుబడులు ప్రవాహం ఏపీకి వరదల ప్రవహించిందని, అంతేకాకుండా రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా కంపెనీలను ఒప్పించడం ప్రశంసనీయమన్నారు. ఈ భాగస్వామ్య సదస్సు తో రాష్ట్రంలో దాదాపు 13 లక్షల కోట్లు పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఒక చరిత్ర అని కొనియాడారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడడం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించినట్లు కనిపిస్తుందని, పెట్టుబడులకు మరోసారి ఏపీని గమ్యస్థానంగా చంద్రబాబు నిలుపుతున్నారని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఇప్పటివరకు రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, లోకేష్ శ్రమకు ఫలితంగా విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతుందన్నారు. విశాఖను గ్లోబల్ డిజిటల్ హబ్ గా తీర్చిదిద్దడంలో ఈ పెట్టుబడులు కీలక పాత్ర పోషించనుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఒక విజనరీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తున్న కృషి మేర భవిష్యత్తులో మూడు ప్రాంతాల్లో భాగమైన వెనుకబడిన ఉత్తరాంధ్ర రూపురేఖలు మారడం ఖాయమని చెప్పడానికి భోగాపురం విమానాశ్రయం పనులు శరవేగంతో కొనసాగుతున్నాయని, అలాగే మూలపేట వాడరేవు పనులు కూడా చాలా వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పవచ్చు అన్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవమేర పలాస నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, పలాసలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి భూసేకరణ పనులు ఉదాహరణగా నిలుస్తాయి అన్నారు. అదేవిధంగా పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి సుమారు 9 కోట్ల రూపాయలు పైగా నిధులు మంజూరు కు కృషి చేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు ప్రజల తరపున దువ్వాడ శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# చంద్ర పుల్లారెడ్డి రచనల పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ

**పలాస, నవంబరు 17(వార్త):** భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటనా పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా సీపీ రెడ్డి రాసిన కొన్ని ముఖ్యమైన రచనలను న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పుస్తకంగా ముద్రించి నవంబర్ 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సీపీ రెడ్డి 41వ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగు- ఇంగ్లిష్ రెండు భాషల్లో పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నదని, ఈసభ కు సీపీ రెడ్డి అభిమానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ నాయకులు గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామిలు పిలుపునిచ్చారు. పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో అమరవీరుల స్మారక భవనం వద్ద సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సీపీ రెడ్డి సభ పోస్టర్ ను, కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి భారత స్వాతంత్రోద్యమ కాలంలో వలస రాజ్య పాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను పోరాటాలవైపు కదిలించాడని అన్నారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం సాధించాలంటే స్వాతంత్రోద్యమానికి కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వం వహించాలని భావించి ఉన్నత చదువును వదులుకొని ఉద్యమంలో క్రియాశీలకంగా కామ్రేడ్ సి పి పాల్గొన్నాడని అన్నారు. 1952లో నందికొట్కూరు శాసనసభ్యులుగా ఎన్నికై అనేక పోరాటాలను నిర్మించాడని పార్టీ పిలుపుమేరకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడని అన్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన మితవాద రివిజనిస్ట్ సిద్ధాంతాన్ని ఎండగట్టి విప్లవకారునిగా భారత విప్లవోద్యమ నిర్మానానికి పూనుకున్నారని అన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రతిఘటనా పోరాటాలను నిర్మించాడని కొనియాడారు. భారత దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడానికి, పురోగమింప చేయడానికి చంద్ర పుల్లారెడ్డి తన జీవితకాలామంత పనిచేశాడని అన్నారు. సీపీ రెడ్డి ద్వారా విప్లవ సైద్ధాంతిక అవగాహనను, ఆయన సహసోపేతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్బంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను సీపీఐ (యం- యల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తెలుగు, ఇంగ్లిష్ అనువాదాలతో పుస్తకాలు తీసుకొస్తుందని, ఈ పుస్తక ఆవిష్కరణ సభను ఈనెల 19న హైదరాబాద్ లోని సుదరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వహించడం జరుగుతుందని విప్లవ శ్రేణులు, సీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రగశీల విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు కృష్ణవేణి కుసుమ, ఈశ్వరమ్మ, జానకమ్మ ఐఎఫ్టియు నాయకులు వీరస్వామి, గోపి మల్లేశ్వరరావు రైతు కూలీ సంఘం నాయకులు పాపయ్య, రాపాక మాధవరావు కర్రి అప్పారావు, పున్నయ్య, కామేశ్వరరావు, అరుణోదయ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.






## ఆదిత్య ఆధ్వర్యంలో జాతీయ సేవా శిబిరాలు



**మందస, నవంబరు 17(వార్త):** మందస మండలంలోని బాలిగాం ఆదిత్య జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ప్రత్యేక సేవా శిబిరాలు ఉమాగిరి, పితాతొలికాలనీలలో ప్రారంభించారు. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆవశ్యకతను వక్తలు తెలిపారు. సేవ చేయడం ప్రతీ ఒక్కరు బాధ్యతని, గ్రామాల్లో చైతన్యం చేయడానికి విద్యార్థులకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కూడా క్రమశిక్షణతో ఈ మంచి అవకాశాన్ని వారం రోజుల పాటు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వాలంటీర్లు ఆయా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, ఉమాగిరి(జిల్లుండ), పితాతొలి సర్పంచ్ లు చింతాడ సుధాగణపతి, చింతాడ కావ్యశ్రీ , గ్రామ పెద్దలు శిష్టు బాబ్జి, ఎంపీటీసీ ప్రతినిధి మట్ట షణ్ముఖరావులతో పాటు ఎన్ఎస్ఎస్ పీఓలు మన్మధరావు, రవిశంకర్, కృష్ణారావు, అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్స్ బొంగి ప్రవీణ్, మార్పు హరికృష్ణప్రసాద్, వాలంటీర్లు పాల్గొన్నారు.



## తిరుపతిలో ప్రదర్శనకు ..

# ఇచ్ఛాపురం కళాకారులు



**ఇచ్ఛాపురం, నవంబరు 17(వార్త):** తిరుమల తిరుపతి బ్రహ్మోత్స వాలలో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి చిన్నారులకు ఆహ్వానం అందింది. తిరుమల తిరుపతి దేవస్థానం పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులకు చక్కని అవకాశాన్ని మరోసారి అందించారు .ఈ నెల 19న వాహన సేవలో, 21వ తేదీ శిల్పారామంలో మరియు 22వ తేదీ మహతి ఆడిటోరియంలో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. నాట్య గురువులు నాట్యాచార్య ఏలేశ్వరపు శ్రీనివాసులు( కూచిపూడి గ్రామం కృష్ణా జిల్లా వాస్తవ్యులు) వీరి ఆధ్వర్యంలో వీరి శిష్య బృందం. దట్టి కావ్య నీలాపు శైలు సిల్ల పూజశ్రీ చాట్ల జయలక్ష్మి ఆసిపు శాతారాణి కొరివి జాగృతి, లిఖిత. దీపిక. జైత్రీకాత్యాన్ని మధుశ్రీ పల్లవి. సింధు జాహ్నవి. చంద్రకళ సుజాత, హేమలత. పూజ గాయత్రి . అక్షయ ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న చిన్నారులందరికీ స్థానికులు వర్తకులు చిన్నారుల తల్లిదండ్రులు నాట్య గురువులకు అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి జయలక్ష్మి దంపతులకు అభినందించారు.

## మూలిపాడులో మార్మోగిన ఆధ్యాత్మికత

**-శ్రీముక్తేశ్వర శివాలయంలో భారీగా భక్తుల పూజలు**



**మందస, నవంబరు 17(వార్త):** మూలిపాడులో ఆధ్యాత్మికత సంతరించుకుంది. నాల్గవ కార్తీక సోమవారం కావడంతో భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. శ్రీముక్తేశ్వర శివాలయంలో సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. అర్చకుడు వినోద్ కుమార్ పాణిగ్రహి ఆధ్వర్యంలో మహిళలు ఈ అర్చనలో పాల్గొన్నారు. ఆలయంలో సుబ్రమణేశ్వరస్వామి ఆలయం, బుద్ధ దేవాలయం, నవగ్రహాలు, లక్ష్మీదేవి, విఘ్నేశ్వరాలయం ఉండడంతో భక్తులు ఆలయానికి ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారు. ఆకాశదీపారాధన, రుద్రాభిషేకాలు జరిపారు. భక్తులు ఆలయ ప్రదక్షణలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావుతో పాటు గ్రామపెద్దలు, యువకులు, మహిళలు ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు హాజరుకాకుంటే.. షోకాజ్ నోటీసులు

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం,నవంబరు17(వార్త):** జిల్లా పరిషత్‌లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కర వేదికకు జిల్లా అధికారులు హాజరుకావాలని, లేకుంటే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కర వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల120 అర్జీలు స్వీకరించారు. సోషల్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-35, రెవెన్యూ 33, పంచాయతీ రాజ్ 21, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 13, గ్రామీణాభివృద్ధి 3, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 2, ఎపిఈపీడిసియల్ 2, విభిన్న ప్రతిభా వంతులు శాఖ 2, మెడికల్ ఎడ్యుకేషన్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, మౌలిక సదుపాయాలు, సమగ్ర శిక్ష, ఎపి యస్ ఆర్టీసీ ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, జి. జయదేవి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వండి

ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్ర మంలో స్వీకరించే అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి స్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులను ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదే శించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులు వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాలు నుండి వచ్చిన 53 మంది పిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటినీ చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదు లన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివ రాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యా లయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, మోసపూరి తమైనవి, ఆస్తి తగాదాలు, కొట్లాట, ఇతరత్రా సమస్యలపై 53 ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546